ఇంటర్ ఫలితాల్లో గిరిజన వసతిగృహా విద్యార్థులు విజయకేతనం

విశాలాంధ్ర-టెక్కలి: తాజాగా శనివారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో టెక్కలి బాలికల గిరిజన వసతిగృహా విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ద్వితీయ సంవత్సరంలో 114 మందికి 108 మంది, ప్రథమ సంవత్సరం 129 మందికి 111 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎంపీసీ లో దాలింబో నాయికో 956 మార్కులు, బైపిసి లో పి హేమామాలిని 954, యం. ఎల్ టిలో ఎస్ పార్వతి 954, సి.యస్.సి లో ఎస్ పవిత్ర 949 మార్కులతో ప్రభుత్వ జూనియర్ కళాశాల టాపర్స్ గా నిలిచారు. ప్రథమ సంవత్సరంలో జమున దొలై హెచ్.ఈ.సి లో 429 మార్కులతో కి కాలేజి టాపర్ గా నిలిచింది. తమ విద్యార్థులు కాలేజీ టాపర్స్ గా నిలవడం చాలా ఆనందంగా ఉందని సంక్షేమ అధికారి దేవాది సునీత తెలియజేశారు.

ఐకెపి భవనంను వినియోగంలోకి తేవాలి

విశాలాంధ్ర-మందస: మండల కేంద్రం మందసలో ఉన్న ఇందిరా క్రాంతి పదం కార్యాలయ భవనం సంవత్సరాల తరబడి నిరుపయోగంగా ఉంది. ఈ కార్యాలయానికి మరమ్మత్తులు చేపట్టి వినియోగించకుండా ఈ శాఖ ఉద్యోగులు మండల మహిళా సమాఖ్య భవనంలో కార్యాలయాన్ని నడుపుతున్నారు. లక్షలాది రూపాయలు వ్యయంతో ఈ భవనాన్ని గత టిడిపి ప్రభుత్వ హయాంలో నిర్మించి ప్రారంభించారు. భవనానికి అన్ని రకాల సౌకర్యాలు ఉన్నప్పటికీ ఎటువంటి కారణం లేకుండా భవనాన్ని వాడకుండా నిరుపయోగంగా వదిలేశారు. అంతేకాక భవనం పూర్తి శిథిలావస్థకు చేరుకోకుండానే మహిళా సమాఖ్య భవనంలో ఈ కార్యాలయాన్ని నడుపుతున్నారు . ఈ పాత భవనం పేరుకే మహిళా సమాఖ్య కార్యాలయ భవనంగా మిగిలిపోయింది. కాగా ఇక్కడ కార్యాలయాన్ని నదుపాయాలు లేని సమావేశ హాలులో నడపడంవల్ల సమావేశానికి వచ్చే మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాక ఈ సమావేశ భవనంలో ఉపాధి హామీపథకం కార్యాలయం కూడా ఉండడం వలన మహిళలకు మరింత అసౌకర్యం కలుగుతోంది. నిరుపయోగంగా వదిలేసిన ఇందిరా క్రాంతి పదం కార్యాలయ భవనాన్ని వినియోగంలోకి తేవాలని మండల స్థాయి అధికారులు ఎన్ని చెప్పినా ఆ శాఖ అధికారులు వినడం లేదు. తక్షణమే ఉన్నతా ధికారులు జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలని భవనాన్ని వినియోగంలోకి తేవాలని కోరుతున్నారు.

శ్రీరామనవమి ఉత్సవాల్లో పలాస ఎమ్మెల్యే శిరీష

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: మండలం నువ్వలరేవు గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీరామ నవమి ఉత్సవాల్లో పలాస నియోజకవర్గ ఎమ్మెల్యే గౌతు శిరీష శనివారం పాల్గొన్నారు. అంతకు ముందు గ్రామదేవత బృందావతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఏటా శ్రీరామనవమి ఉత్సవాలను నువ్వలరేవు గ్రామంలో ఘనంగా నిర్వహిస్తూ ఉంటారని, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ వస్తున్నారని పేర్కొన్నారు.

డా.బి.ఆర్.అంబేద్కర్ తైలవర్ణచిత్ర రూపకర్త కేత

విశాలాంధ్ర-పొందూరు: ఈ నెల 14న (సోమవారం) దార్శనికుడు, భారత రాజ్యాంగ నిర్మాత జయంతి సందర్భంగా ఆ మహానుభావుని తైలవర్ణ చిత్రాన్ని స్థానిక రామ్మోహనరావు కాలనీకి చెందిన యువ చిత్రకారుడు కేత శ్రీను రూపొందించారు. ఈ చిత్రం ఎంతో సహజసిద్ధంగా ఉంది.గత పదిహేను ఏళ్ళుగా ఎన్నో తైలవర్ణ చిత్రాలను గీసి ప్రశంసలు అందుకుంటున్నారు.ఇంతవరకు దాదాపుగా 150 చిత్రాలను గీశారు. కళింగాంధ్రలో నాటి ప్రఖ్యాత కవి అడిదం సూరకవి చిత్రం ఎక్కడా దొరకప్తోతే భక్తి సమాచారం మాసపత్రిక(విజయనగరం) సంపాదకులు సముద్రాల నాగరాజు కోరిక మేరకు ఓ ఊహా చిత్రాన్ని శ్రీను రూపొందించి కృతకృత్యుడయ్యాడు. ఏకలవ్యుని తరహాలోనే గురువు లేకుండానే చిత్రకళను స్వయం కృషితో సాకారం చేసుకోవడం ఎంతయినా అభినందనీయం. నాటి రవివర్మ నుంచి నేటి మణిపాత్రుని నాగేశ్వరరావు,సుంకర చలపతిరావు, అంగ సాంబశివరావు వంటి ప్రముఖ చిత్రకారులు గీసిన చిత్రాలను పరిశీలించి ఈ కళలోని మెళకువలను అవపోశాన పట్టాడు. గతంలో ఈ చిత్రకారుని ప్రతిభను ఆమదాలవలస శాసనసభ్యుడు కూన రవికుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ చిత్రకారుడు స్థానిక భాష్యం పాఠశాల బస్సు సర్వీసులో పనిచేస్తున్నాడు.

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఆదర్శ జయకేతనం

విశాలాంధ్ర-రణస్థలం: విశాలాంధ్ర మండలంలో కొండ ములగాం ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థులు శనివారం విడుదల అయిన ఇంటర్ ఫలితాల్లో జయకేతనం ఎగురవేశారు. మొదటి సంవత్సరం బైపిసి లో 440 మార్కులకు గాను 428 గొట్టా. మోహిని,వంక. భాను కు 426 అలాగే ఎంపిసిలో సుఫియా షాహిన్ 470 మార్కులకు 463 సీహెచ్ చరిస్మా 458 మార్కులు, సిఇసి 500 మార్కులు గాను ఎం. కామేశ్వరి 407 మరియు కె. కావ్య కు 376 మార్కులు సాధించిగా, ద్వితీయ సంవత్సరంలో కోన. స్వాతి ఎం. పి. సి లో 1000 మార్కులకు 967 అలాగే ఎస్.దివ్య కు కూడా 967 మార్కులు వచ్చాయి. ద్వితీయ బైపిసిలో ఎల్. పల్లవి 1000 మార్కులు గాను 967 మార్కులు అనుశ్రీ 966 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరానికి సి. ఇ. సి అలాగే ద్వితీయ సంవత్సరం సిఇసి లో తెజేశ్వర రావుకు 1000 మార్కులు గాను 859 మార్కులు ఎంఈసిలో కె.జాహ్నవి 824 మార్కులు సాధించినందుకు కళాశాల ప్రిన్సిపాల్ పొట్నూరు. శ్రీధర్ విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ మిఠాయి తినిపించారు.

గురుకుల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ఇంటర్మీడియట్ ఫలితాల్లో పలు ప్రభుత్వ కళాశాలల్లో చదివిన విద్యార్థులు ప్రతిభ చూపారు. దుప్పలవలసలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల/ కళాశాలలో చదువుతున్న జోగిపాటి వినయ్ కుమార్ (ఇప్పిలి, శ్రీకాకుళం రూరల్ (మండలం) ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూపులో 969 మార్కులు సాధించాడు. ఎచ్చెర్లలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల/ కళాశాలకు చెందిన బి.హరిత (పలాస) ఎంపీపీ ద్వితీయ సంవత్సరంలో 958 మార్కులు సాధించింది. కుప్పిలిలోని మోడల్ స్కూల్ / కళాశాలలో నక్క జాహ్నవి (కొంగరాం, ఎచ్చెర్ల మండలం) బైపీపీ ద్వితీయ సంవత్సరంలో 960 మార్కులు సాధించింది. విశాఖలోని ఓ ప్రైవేటు కళాశాలలో చదువుతున్న ఫరీద్పేట గ్రామానికి చెందిన సీపాన హరిప్రియ ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో 470కు 463 మార్కులు సాధించింది.

ఎస్సీలకు రూ.18.74 కోట్ల ప్రోత్సాహం

కలెక్టర్ స్వప్నిల్ దినకర్

- ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-%26 అమల్లోకి..
- 450 మందికి బ్యాంకు రుణాల మంజూరు..

విశాలాంధ్ర-శ్రీకాకుళం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 కింద శ్రీకాకుళం జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు సంబంధించి భారీ ఆర్థిక సహాయాన్ని అందించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లాలో మొత్తం 450 మంది లబ్ధిదారులకు రూ. 18.74 కోట్ల విలువైన రుణాలను మంజూరు చేయనున్నట్టు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మొత్తం ఆర్థిక సహాయంలో బ్యాంకుల ద్వారా రూ. 1040.55 లక్షల రుణం, ప్రభుత్వ సబ్సిడీగా రూ. 740.56 లక్షలు, లబ్ధిదారుల వాటాగా రూ. 93.74 లక్షలు ఉంటాయని కలెక్టర్ వివరించారు. ఈ పథకం కింద ట్రాన్స్‌పోర్ట్ రంగంలో 137 మందికి, పారిశ్రామిక, సేవా, వ్యాపార రంగాల్లో 309 మందికి, వ్యవసాయ రంగంలో 4 మందికి రుణాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్టు చెప్పారు. దరఖాస్తుదారు వయస్సు 21 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉండాలి. శ్రీకాకుళం జిల్లాకు చెందినవారై ఉండాలి. కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు తప్పనిసరి. ట్రాన్స్‌పోర్ట్ రంగానికి దరఖాస్తు చేస్తే డ్రైవింగ్ లైసెన్స్, బ్యాడ్జ్ ఉండాలి. ఒక్క రేషన్ కార్డుపై ఒకరికి మాత్రమే లబ్ధి, గతంలో రుణం తీసుకుని తిరిగి చెల్లించని వారు అర్హులు కారు. ఈ పథకానికి అర్హులైన అభ్యర్థులు ఏప్రిల్ 14 నుంచి మే 10 వరకు తమ గ్రామ/వార్డు సచివాలయాల్లో గానీ, లేదా ఇతర ఇంటర్నెట్ సెంటర్ల ద్వారా గానీ దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తు కోసం https://apobmms.apcfss.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. ఆధార్ కార్డు రేషన్ కార్డ్ కుల ధ్రువీకరణ పత్రము పాస్పోర్ట్ సైజ్ ఫోటో తో వెబ్ సైట్ లో వివరాల నమోదు అనంతరము మండల అభివృద్ధి అధికారి లేదా మున్సిపల్ కమీషనర్‌ను సంప్రదించవచ్చని చెప్పారు. ఎస్సీ యాక్షన్ ప్లాన్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెరిగి, వారి కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మెరుగవుతాయని భావిస్తున్నాం," అని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.

రోడ్డు ప్రమాద బాధితునికి 80,600 ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: సంతబొమ్మాళి మండలం మర్రిపాడు గ్రామపంచాయతీ ప్రజలు ఉదారవాదం అందరినీ ఆకట్టుకుంటుంది. వివరాల్లోకి వెళ్తే విజయనగరం జిల్లా రణస్థలం మండలం రామచంద్రాపురం గ్రామ వాస్తవ్యులు ఎస్ వి రమణ అనే 34 సంవత్సరాల యువకుడు గత 20 రోజుల క్రిందట రణస్థలం సమీపంలో జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదురుగా నిలిపి ఉన్న లారీని బలంగా ఢీకొనడంతో రమణ అనే యువకుడికి తలకి తీవ్రమైన గాయాలు పాలయ్యారు . నిరుపేద కుటుంబానికి చెందిన రమణ అనే వ్యక్తికి ఇద్దరు పసిపిల్లలు ఉండడంతో క్షతగాత్రుడు కి చికిత్స నిమిత్తం లక్షలలో అవసరం ఉండటం వలన నిరుపేద కుటుంబానికి చెందిన రమణకు నిండు ప్రయాణం నిలబెట్టి తన పిల్లలకి తండ్రి అయ్యేలా కాపాడుకోవాలని ధోరణితో మర్రిపాడు ప్రజలు ఉమ్మడిగా 80600 ఆర్థిక సహాయం చేసి తమ ఉదారవాదాన్ని చాటుకున్నారు. ప్రస్తుతం రమణ క్షతగాత్రుడు విశాఖపట్నంలో ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఉన్నారు. గాయపడిన క్షతగాత్రుడు కి శనివారం ఉదయం మరిపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి మరియు సంతబొమ్మాళి మండల మాజీపిఎస్ఎస్ అధ్యక్షులు రాంప్రసాద్ చేతుల మీదుగా మర్రిపాడు లో ఉన్న తమ అత్తమామలకు 80, 600 రూపాయలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మర్రిపాడు గ్రామపంచాయతీ యువకుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బందరువానిపేట అభివృద్ధి నా బాధ్యత..

- గ్రామంలోని సమస్యలు తెలుసుకునేందుకు పల్లెనిద్ర
- సముద్రంలోకి సీసీ రోడ్డు నిర్మాణం చేస్తాం
- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర-గార: బందరువానిపేటను అన్ని విధాలుగా బాగు చేసి అభివృద్ధి చేసే బాధ్యత నాది అని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ హామీనిచ్చారు. మండలంలోని బందరువాని పేటలో శుక్రవారం పల్లెనిద్ర చేసిన ఎమ్మెల్యే గొండు శంకర్ శనివారం ఉదయం సముద్ర తీర ప్రాంతంలో పర్యటించారు. అనంతరం గ్రామంలో గ్రామ ప్రజలతో రచ్చబండ వద్ద మాట్లాడుతూ గ్రామంలో శ్మశానవాటిక, లైటింగ్ హౌస్, సముద్రతీర ప్రాంతం, కాంపౌండ్‌వాల్, శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంకు పరిశీలించానని చెప్పారు. గ్రామంలో సమస్యలను తెలుసుకునేందుకు పల్లెనిద్ర చేసినట్టు వివరించారు. టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న ఎన్టీ రామారావు ఈ ప్రాంతానికి వచ్చి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారన్నారు. ఆనాటి తరువాత ఇక్కడ సౌకర్యాలు ఏవీ ఇక్కడ కల్పించలేదని, ఎన్టీఆర్ స్ఫూర్తితో సముద్రంలోకి వెళ్లి చేపలను ఒడ్డుకు మోసుకొని వచ్చేందుకు, మార్కెట్‌కు తరలించేం దుకు మీరు ఎంత ఇబ్బంది పడుతున్నారో ప్రత్యక్షంగా చూశానన్నారు. సముద్రంలో కొంత దూరం వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేవడతామని వివరించారు. రోడ్డు కొట్టుకుపోకుండా రాళ్లతో నిర్మాణాలు చేపడతామని చెప్పారు. దీంతో చేపలను ఎక్కువ దూరం మోసే పరిస్థితిని బయట పడవచ్చునని అన్నారు. గ్రామంలో ఎక్కువ మంది మంచినీటి కుళాయిలకు మోటార్లు బిగించిన పరిస్థితిని పరిశీలించానని స్పష్టం చేశారు. రెండు రోజుల్లో సర్వే చేసి వారికి నోటీసులు ఇవ్వడం జరుగుతుందని, వెంటనే మోటార్లు తొలగించకుంటే కఠినచర్యలు తీసుకుంటామని వివరించారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతీ ఇంటికి కుళాయి కనెక్షన్‌ను అందజేస్తామన్నారు. గ్రామంలో చాలచాలని ఇళ్లల్లో ప్రజలు అనేక దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని త్వరలో గ్రామంలో అన్ని సదుపాయాలతో కూడిన కాలనీని నిర్మించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కాలనీలను ప్రభుత్వం నిర్మించి ఇస్తుందా... లేది బిల్లులు చెల్లిస్తే లబ్ధిదారులే నిర్మించుకుంటారా అన్నది త్వరలో ముఖ్యమంత్రితో చర్చిస్తానని హామీనిచ్చారు. గ్రామంలో తన దృష్టిని వచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరించే బాధ్యతను నాది అంటూ ప్రజలకు హామీనిచ్చారు.

అఫ్ షోర్ నిర్వాసితులకు అన్ని విధాలా ఆదుకుంటాం : ఎమ్మెల్యే ఎంజీఆర్

రిజర్వాయర్ పనులు మంత్రి అచ్చెన్నాయుడుతో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఎంజీఆం

విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం: మహేంద్ర తనయ ఆఫ్ షోర్ రిజర్వాయర్ పనులు పునఃప్రారంభం పై సమీక్షా సమావేశం లో రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పలాస శాసనసభ్యులు గౌతు శిరీష, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, రెవెన్యూ, ఇరిగేషన్, డివిజనల్, జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు, నిర్వాసిత గ్రామ ప్రజలతో కలిసి పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడి గోవిందరావు శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంజిఆర్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసి రైతులను, నిర్వాసితులను గాలికి వదిలివేయడంతో మరలా మన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్ది నెలల్లోనే నిధులు కేటాయించి ప్రాజెక్టును పునఃప్రారంభించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కే దక్కుతుందని అన్నారు. అలాగే సాగునీటి ప్రాజెక్టులను నిర్మించాలన్న రైతులను ఆదుకోవాలన్నా ఒక్క తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే కొనియాడారు. అదేవిధంగా అఫ్ షోర్ నిర్వాసితుల గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

ఇంటర్ ఫలితాలలో కళ్యాణి జూనియర్ కాలేజ్ విద్యార్థులు ప్రభంజనం.

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని కే కొత్తూరు శ్రీ కళ్యాణీ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో సన్ రైజ్ గ్రూప్ ఆధ్వర్యంలో నడుపుతున్న శ్రీ కళ్యాణి జూనియర్ కళాశాల విద్యార్థులు నియోజకవర్గ,మండల స్థాయిలో ఫలితాలలో ప్రథమ స్థానంలో నిలిచి ప్రభంజనం సృష్టించారు. ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ గ్రూపు లో చెందిన ప్రియా సాత్విక (460/470) బైపీసీలో ఆనింగి శైలజ (429/440) మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ గ్రూప్ లో కవిటికి చెందిన గుడియా హేమలత 987/1000రిశాతం మార్కులు, బైపిసి గ్రూప్ లో పూడి చాందిని (954/1000శాతంమార్కులు సాధించారు. ఈ మేరకు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు శ్రీ కళ్యాణి కళాశాల మేనేజ్మెంట్, అధ్యాపక సిబ్బంది విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

శ్రీరామ ఇంటర్ విద్యార్థుల సత్తా...

విశాలాంధ్ర-హిరమండలం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంటర్ మీడియట్ విద్యా ఫలితాలు శనివారం విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చేతులు మీదుగా విడుదల చేశారు. ఈసందర్భంగా హిరమండలం పెద్ద కోరాడ వీధి లోని శ్రీ రామ జూనియర్ కళాశాల కు చెందిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాల్లో విద్యార్థులు వారి సత్తా చాటారని శ్రీరామ జూనియర్ కళాశాల కర స్పాండెంట్ రెడ్డి గోపాలరావు శనివారం విలేకరుల కు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని దోమ చాందిని 959, బెవర సంతోష్ 946 మార్కులు బైపీసీ విభాగంలో అల్లాడ లిఖిత కుమారి 936 మార్కులు, ప్రథమ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని పెంకి రమ్య 409/470మార్కులు బైపీసీ విభాగంలో లావేటి సంధ్య 406/440 మార్కులు సాధించినట్లు చెప్పారు. ప్రథమ సంవత్సరం 72 శాతం, ద్వితీయ సంవత్సరం 83 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల డైరెక్టర్ రెడ్డి అప్పారావు, ప్రిన్సిపాల్ టి శాంతారావు, ఎ.వో సురేస్ తో పాటు, అధ్యాపకులు అభినందించారు.

సత్తా చాటిన ఇంటర్ విద్యార్థులు

విశాలాంధ్ర-సోంపేట: ఇంటర్మీడియెట్ ఫలితాల్లో సోంపేట మండలానికి చెందిన వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల విద్యార్థులు సత్తా చాటారు. సంస్కారభారతి జూనియర్ కళాశాల నుంచి ఎంపీసీ విభాగంలో ఎం.ప్రవీణ్ 464, జె.వంశీ 463, ఎ.దుష్యంత్ 462, బి.వందన 461 మార్కులు సాధించి తమ సత్తా చాటారు. బైపీసీ విభాగంలో బి.ఖగేశ్వరి 434, సీఈసీ విభాగంలో జి.సంతోష్ 436 మార్కులతో సత్తా చాటారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంసీసీ విభాగంలో బి.రాహుల్ 976, బైపీసీ విభాగంలో జి.భువనకృతి 973 మార్కులతో తమ ఆధిక్యత ప్రదర్శించారు.

ఏపీ మోడల్ కళాశాల నుంచి : ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో డి.పూజ 960 మార్కులు, బైపీసీ విభాగం నుంచి బి.మౌనిక 908మార్కులు, సీఈసీ విభాగం నుంచి కె.రేష్మ 652 మార్కులతో సత్తా చాటినట్లు మోడల్ కళాశాల ప్రిన్సిపాల్ వర్మ తెలిపారు. ఫస్టియర్ నుంచి ఎంపీసీ విభాగంలో ఎం.జ్యోతి 433 మార్కులు, బైపీసీ నుంచి జి.సంధ్య 410, సీఈసీ విభాగం నుంచి పల్లవి 437, ఎంఈసీ విభాగం నుంచి జన్నెల 331 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ వర్మ తెలిపారు. సోంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం కంప్యూటర్ సైన్ విభాగంలో సోనాలి సాహు 488, ఎంపీసీ విభాగంలో కె.ప్రవీణ్ 452, బైపీసీ విభాగంలో అఖిల గౌడో 388, సీఈసీ విభాగంలో శ్రీకర్ బెజ్జో 369, హెచ్ఈసీ విభాగంలో గాయత్రి 387 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ మోహనరావు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో పి.అనూషపాత్రో 927 మార్కులు, ఒకేషనల్ కోర్సులో రుద్రప్రతాప్ 910, బైపీసీలో అరుణ గౌడో, జ్యోతి గౌడో 887 మార్కులు సాధించినట్లు తెలిపారు.

సత్తా చాటిన శ్రీకుమార్ విద్యార్థిని: సోంపేట పట్టణంలోని ప్రైవేటు కళాశాల విద్యార్థిని జి.శివాని ఇంటర్ ఫస్టియర్‌లో ఎంపీసీ విభాగంలో 470మార్కులకు గాను 465 మార్కులు సాధించి తన సత్తా చాటుకుంది. సోంపేట మండలంలో అత్యధిక మార్కులు ఇంటర్ ఫస్టియర్‌లో సాధించి రికార్డు నెలకొల్పినట్టు తెలుస్తోంది.

ఇంటర్ సెకండియర్ లో సారవకోట కేజీబీ ప్రభంజనం

విశాలాంధ్ర-జలుమూరు: శనివారం విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో సారవకోట కేజీబీవీ కళాశాల కు ఇంటర్ సెకండియర్ లో శతశాతం ఉత్తీర్ణత సాధించగా ఫస్ట్ ఇయర్లో 96.78శాతం ఉత్తీర్ణత సంపాదించినట్లు కళాశాల ప్రత్యేక అధికారిని అరుణ నాయుడు తెలిపారు. ఫస్ట్ ఇయర్ 32 మందికి 31 మంది ఉత్తీర్ణత సాధించగా ఒక్కరు ఫెయిల్ అయ్యారని సెకండియర్ లో 19 మందికి 19 మంది పాస్ అయ్యారని ఆమె తెలిపారు. కళాశాల టాపర్ నిలిచిన ఎస్ శిరీష 966 మార్కు సాధించినట్లు ఆమె తెలిపారు. కళాశాలలో శనివారం మధ్యాహ్నం తిరిషాకు ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ సిబ్బంది మిఠాయిలు పంపిణీ చేశారు. మంచి రిజల్ట్ సంపాదించిన కేజీబీ సిబ్బందికి మండల విద్యాశాఖ అధికారి మధు, వెంకటరమణ అభినందించారు.

ఇంటర్‌లో ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని రాజపురం ఆదర్శ పాఠశాల ఇంటర్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. శనివారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరం విద్యార్థులు 81 శాతం, బైపిసి 33.33 శాతం,ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థులు 54 శాతం,బైపిసి 91 శాతం, సిఇసి 86శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ ఎం ఈశ్వరరావు తెలిపారు.రెండవ సంవత్సరం ఎంపీసీలో వి.నీరజ (945/1000), కేయ్య దినేష్ (907/1000), బైపీసీ నుండి మండల రోజా(922/1000) ఉషారాణి సాహు (921/1000), సవంగి బసంతి, (913/1000) మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. అలాగే మొదటి సంవత్సరం ఎంపీసీ నుండి ఇసురు మహేష్, (439/470), జి ధనలక్ష్మి (413/470), బైపిసి నుంచి బి త్రివేణి(391/440) అత్యధిక మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఈశ్వర రావు తెలిపారు.

ఇంటర్ లో కేజీబీవీ విద్యార్థినిల సత్తా..

విశాలాంధ్ర-హిరమండలం : మండలకేంద్రమైన హిర మండలం ఆర్టీసీ కాంప్లెక్స్ కు సమీపంలో ని కస్తూరి బా గాంధీబాలికల విద్యాలయం లోని విద్యార్థుని లు శనివారం విడుదల చేసిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో విజయ ఢంకా మ్రోగించారని కేజీబీవీ ప్రిన్సిపాల్ సంపతరావు కృష్ణవేణి విలేకరుల కు శనివారం తెలిపారు. ద్వితీయసంత్సరం బైపీసీ విద్యార్థి ని జి రేఖ 946 మార్కులు సాధించగా ప్రథమ సంత్సరం విద్యార్థి ని కే సంధ్య 399/440 మార్కులు సాధించారని అన్నారు. సెకెండ్ ఇయర్ కీ 28 మంది విద్యా ర్థినిలు పరిక్ష లకు హాజరు కాగా 27 మంది పాస్ అయ్యారని ప్రథమ ఇంటర్ కు 31 మంది హాజరు కాగా, 21 మంది పాస్ అయ్యారని ప్రిన్సిపాల్ తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో 'శ్రీ సంపత్‌సాయి' విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-నరసన్నపేట: పట్టణంలో శ్రీ సంపత్‌సాయి ఐఐటి, మెడికల్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు శనివారం విడుదలయిన ఇంటర్మీ డియట్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చారు. కళాశాలకు చెందిన సూరపు శ్రావణి, పల్ల రవివర్మ ఎం.పి.సి ప్రథమ సంవత్సరం(ఈ.ఎం)464/470మార్కులు సాధించి, ప్రథమశ్రేణి కైవసం చేసుకున్నారు. అలాగే కళాశాలలో ఎం.పి.సి ద్వితీయ సంవత్సరం(ఈ.ఎం)కు చెందిన విధ్యార్థులు టి.స్రవంతి, డి.భారతి-988/1000 మార్కులు సాధించారు. వీరితో పాటు కళాశాలకు చెందిన బై.పి.సి(ఈ.ఎం) విధ్యార్థినులు, జి.ప్రియాంక-986/1000, ఆర్.సౌమ్యశ్రీ-985, సిహెచ్.హేమలత-984, టి.చిన్మయి, ఎస్.నరసింహానాయుడు-983, వి.అనూరాధ, వి.జ్ఞానరూపేష్‌శర్మ-982, ఎం.వనిత-981, ఎన్.శిరీష, ఎస్.భవ్యశ్రీ-980 మార్కులు సాధించారు. ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థు లకు కళాశాల కరస్పాండెంట్, జి.గణపతిరావు, అధ్యాపక సిబ్బంది పుష్పగుచ్ఛమందించి, అభినందనలు తెలియచేశారు.

ఇంటర్‌లో అత్యధిక మార్కులు పొందిన 'పద్మావతి' విద్యార్థులు

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక పద్మావతి జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు పొందారని కళాశాల డైరక్టర్, సిహెచ్.దుర్గాప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంటూ ఎం.పి.సి విభాగానికి చెందిన పి.అనిల్ కుమార్-463 మార్కులు సాధించగా, పాగోటి సుశీల, పల్లవి-460మార్కులు సాధించారని తెలిపారు. అలాగే బై.పి.సి విభాగానికి చెందిన చల్ల చాందిని-440 మార్కులకు 428మార్కులు కైవసం చేసుకుందన్నారు. పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు కళాశాల డైరక్టర్, సిహెచ్.దుర్గాప్రసాద్ పుష్పగుచ్ఛమందించి, అభినందనలు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో 'జ్ఞానజ్యోతి' విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక జ్ఞానజ్యోతి ఐఐటి, మెడికల్ జూని యర్ కళాశాలకు చెందిన విద్యార్థులు శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో ప్రభంజ నం సృష్టించారు. కళాశాలకు చెందిన విద్యార్థి, ధర్మాన యుగంధర్ ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాల్లో ఎం.పి.సి విభాగంలో 464/470మార్కులు సాధింగా, పట్ల కృష్ణ ఎంపిసిలో 460మార్కులు పొందారు. అలాగే పొనపన నీరజ ప్రథమ సంవత్సర ఫలితాల్లో బై.పి.సి విభాగంలో 431/440 మార్కులు కైవసం చేసుకోగా, యాళ్ళ ధరణి బైపిసి విభాగంలో 429/440 మార్కులు సాధించారు. ఇక ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఎంపిసి విభాగంలో 987/1000మార్కులు. బైపిసి విభాగంలో 984/1000మార్కులు కైవసం చేసుకున్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్, వరుదు ప్రవీణ పుష్పగుచ్ఛమందించి, అభినందనలు తెలిపారు.

సంతబొమ్మాళిలో సత్తా చాటిన ఇంటర్ విద్యార్థులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: ఇంటర్మీడియట్ బోర్డ్ శనివారం విడుదల చేసిన ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలలో సంతబొమ్మాళి మండలంలో గల కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయం, నౌపడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు సత్తా చాటారు. కస్తూరిబా పాఠశాలలో ఎం. స్రవంతి బైపీసీలో ఫస్టియర్ ఇంటర్లో 470 మార్కులకు గాను 461 మార్కులు సాధించారు. అలాగే బి.జ్యోతి ద్వితీయ సంవత్సరం బైపీసీలో 1000 మార్కులకు గాను 962 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ లో 40 మంది విద్యార్థులకు గాను 37 మంది విద్యార్థులు పాస్ కాగా 92.5 శాతం రిజల్ట్ వచ్చినట్లు ప్రిన్సిపాల్ లక్ష్మి తెలిపారు. అలాగే ద్వితీయ సంవత్సరం 32 మంది విద్యార్థులకు గాను 32 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై శత శాతం ఫలితాలు లభించాయి అని ప్రిన్సిపల్ తెలిపారు. అలాగే నౌపడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరపటి తేజేశ్వరి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 1000 మార్కులకు గాను 970 మార్కులు సాధించి, సంతబొమ్మాళి మండలంలో ప్రథమ స్థానంలో టాపర్ గా నిలిచారు. ఎం గీతా చరణ్ ఎంపీసీ గ్రూపులో1000 మార్కులకు గాను 958 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. విద్యార్థిని ప్రతిభ పట్ల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందించారు.

సత్తా చాటిన సారవకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల

విశాలాంధ్ర-జలుమూరు: మండల కేంద్రం సారవకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉత్తీర్ణత శాతం ప్రథమ సంవత్సరం 94శాతం ద్వితీయ సంవత్సరం 98% లభించిందని ప్రిన్సిపాల్ వి సుశీల్ కుమార్ తెలిపారు. ఫస్ట్ ఎంపీసీలో ఆర్ యోగేంద్రరావు 470 మార్కులు గాను 455 మార్కులు సంపాదించి ప్రథమ స్థానంలోనిలిచారని సెకండ్ ఇయర్ బైపిసికి చెందిన వి మౌనిక వెయ్యి మార్కులకు 960 సాధించిందని ప్రిన్సిపాల్ తెలిపారు.

తండ్రి లేని దుఃఖాన్ని అధిగమించి ఇంటర్ లో సత్తా చాటిన విద్యార్థిని



విశాలాంధ్ర-మందస: కటిక పేదరికం.. ఓ పక్క తండ్రి మరణం.. మరో పక్క పరీక్షలు అయినా మొక్కవోని దీక్షతో ఇంటర్మీడియట్ పరీక్షలు రాసి ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించింది శివాని పండా. తండ్రి కూలి పనుల నిమిత్తం కార్పెంటర్ పనులు చేస్తూ ఇంటికి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో గుండెపోటుతో మరణించారు. ఇంకా పది రోజులు లోపల సాంప్రదాయ బద్దంగా జరగాల్సిన తండ్రి కార్యక్రమాలు జరుగుతుండగా ఇంటర్మీడియట్ పరీక్షలు రాసి, ఫలితాలలో రాష్ట్రస్థాయిలో సత్తా చాటింది. మందస గ్రామం నిరుపేద బ్రాహ్మణ కుటుంబానికిచెందిన శివాని తండ్రి జగబంధు.పండా కార్పెంటర్ పని చేస్తూ జీవనాన్ని సాగించేవాడు. కాగా తల్లి గృహిణి. హరిపురం శాతవాహన కళాశాలలో, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యనభ్యసిస్తూ, పబ్లిక్ పరీక్షలు రాస్తున్న సమయంలో శివాని తండ్రి గుండెపోటుతో మరణించడంతో, దుఃఖాన్ని దిగమింగుకొని మిగిలిన పరీక్షలను రాసి, నేడు విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాలలో సీఈసీ గ్రూపులో 483/500 మార్కులు తెచ్చుకుని రాష్ట్రస్థాయిలో సత్తా చాటింది.

ఎ.పి.పి.ఎఫ్ ఆధ్వర్యంలో పాస్టర్ ప్రవీణ్ ఆదరణ కూడిక

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ వి.జీవన్ కుమార్ యొక్క ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు బిషప్ బర్నబాస్ బింకం అధ్యక్షతన శనివారం పాస్టర్ ప్రవీణ్ వగడాల ఆదరణ కూడిక శ్రీకాకుళం లో స్థానిక మెర్సి చర్చ్ లో ఘనంగా జరిగింది. క్రైస్తవుల ఐక్యత కొరకు ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జనరల్ సెక్రటరి ఇమ్మానుయేలు అల్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉన్న పలు ప్రాంతాల నుంచి దైవ సేవకులు శ్రీకాకుళం పట్టణ నాయకులు, మరియు క్రిస్టియన్స్ సెక్యూలర్ సర్వీస్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

ఆఫ్ షోర్‌ను ప్రాధాన్యత ప్రాజెక్టుగా గుర్తించాం : మంత్రి అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర - పలాస : పలాస మండలం రేగులపాడు వద్ద అసంపూర్తిగా నిలిచిపోయిన ఆఫ్ షోర్ నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చే న్నాయుడు అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2008లో దివంగత టెక్కలి ఎమ్మెల్యే హనుమంతు అప్పయ్య దొర మెలియాపుట్టి మండలం చీపురుపల్లి వద్ద ఆఫ్ షోర్ నిర్మాణానికి అంకురార్పణ చేశారని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి తో రేగులపాడు వద్ద శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. 2008 నుండి 2014 వరకు ప్రాజెక్ట్ నిర్మాణానికి 127 కోట్ల రూపాయలు మంజూరు చేయగా పనులు ప్రారంభమయ్యాయి అని అన్నారు. అయితే భూములు కోల్పోయిన నిర్వాసితుల సమస్యలను పరిష్కరించ కపోవడంతో పనులు నిలిచి పోయాయని తిరిగి నవ్యాంధ్రప్రదేశ్ లో 2014 నుండి 2019 తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటి పలాస ఎమ్మెల్యే గౌతు శివాజీ గడ్డం దీక్ష చేయడంతో 454 కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఆఫ్ షోర్ ఫైల్ లను తానే స్వయంగా మోసుకెళ్లిన సంగతిని ఉటంకించారు. అయితే 2019 నుండి 24 వరకు వైసిపి పాలనలో రిజర్వాయర్ పనులు పడకేసేయని దీనిని పూర్తి చేసేందుకు ఎవరు దృష్టి సారించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ మరలా అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో 80 శాతం పనులు జరిగి అసంపూర్తిగా నిలిచిపోయిన ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసేందుకు ముఖ్య మంత్రి దృష్టి సారించారని అన్నారు. అయితే ఆఫ్ షోర్ రిజర్వాయర్ పనులు 25 శాతం మాత్రమే పూర్తవడంతో దీనిని పరిగణలోకి తీసుకోలేదని జాబితా నుండి తీసేసారని తెలిపారు. ఆర్థిక మంత్రి తన సహచరుడు కావడంతో ప్రాధాన్యత ప్రాజెక్టు వరుసలో ఆఫ్ షోర్ ను పరిగణలోకి తీసుకోవడంతో మొదటగా 30 కోట్ల రూపాయలు కేటాయించడంతో అవి పని చేసిన కాంట్రాక్టర్ కు బిల్లులు చెల్లించమని అన్నారు. ఇటీవల రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో 90 కోట్ల రూపాయలు ఆఫ్ షోర్ కు కేటాయించడం, నిధులు విడుదల కావడంతో గత 20 రోజులుగా పండగ వాతావరణంలా నిర్మాణ పనులు జరుగుతు న్నాయని సంతోషం వ్యక్తం చేశారు. భూములు కోల్పోయిన నిర్వాసితుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరిస్తామని, నిర్మాణ పనులకు ఇబ్బందులు లేకుండా రైతులు సహకరించాలని కోరారు. రేగులపాడు, చీపురుపల్లి రైతుల సమస్యలు ఉన్నాయని వారంలోగా న్యాయం చేస్తామన్నారు. ప్యాకేజీలు రానివారికి త్వరితగతిన అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రాజెక్టు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని వచ్చే మూడు నెలల్లో 17 లక్షల క్యూబిక్ మీటర్ల పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బిల్లులు చెల్లింపు విషయంలో స్వయంగా బాధ్యత తీసుకుంటానని అన్నారు. పలాస ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ మాజీ మంత్రి అప్పలరాజు ఈ ప్రాంత రైతులకు సాగు నీరు అందించడానికి ఐదేళ్లుగా దృష్టి పెట్టలేదని అన్నారు. శివారు భూములకు నీరు అందించలేక మంత్రి అచ్చెన్నాయుడు దీనికి కారణమని నెపం చూపించారన్నారు. ఎమ్మెల్యేగా తాను గెలిచిన తర్వాత కేవలం నెల రోజుల్లోనే శివార ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించానని గుర్తు చేశారు. ఆఫ్ షోర్ రిజర్వాయర్ ప్రాజెక్టు ఎప్పుడో పూర్తి కావలసి ఉన్న వైసీపీ ప్రభుత్వంలో దీనిపై దృష్టి సారించి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ కారణాలతో ప్రాజెక్టు పనులు అడ్డుపడకుండా ఉండాలని అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. రాజకీయ కక్షలతో పనులను ఆపవద్దని, ఎన్నికల వరకే పార్టీలని అన్నారు. నిర్మాణ పనులకు రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వర్మనా అహ్మాద్ ఖాన్, పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, పలాస ఆర్డిఓ జి వెంకటేష్, టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, పలాస తహసిల్దార్ కళ్యాణ చక్రవర్తి, ఈ ఈ శేఖర్ బాబు, ఇరిగేషన్ అధికారులు, టిడిపి నాయకులు లొడగల కామేశ్వరరావు యాదవ్, జీకే నాయుడు, దువ్వాడ శ్రీకాంత్, మల్లి పెద్ది చిన్ని పాల్గొన్నారు.

చీపుర్లకు మద్దతు ధర కల్పించండి

విశాలాంధ్ర - జలుమూరు : ఐటీడీఏ సీతంపేట పరిధిలో శ్రీకాకుళం మరియు మన్యం ఉభయ జిల్లాలలో గిరిజనులు కొండపోడు వ్యవసాయం చేసుకొని పండించిన పంటను ముఖ్యంగా చీపురు కట్ట పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని గిరిజన ఐక్యవేదిక నాయకులు చౌదరి లక్ష్మీనారాయణ పలువురు సభ్యులు సీతంపేట ఐటిడి అధికారులు కోరారు. శనివారం కలిసినట్లు సారవకోట గిరిజన ఐక్యవేదిక కార్యాలయంలో వారు తెలిపారు. గిట్టుబాటు ధర లేక గిరిజనులు పండించిన చీపురులు కట్టలు ఎండకు ఎండుతూ ఉన్నాయని వారు ఆందోళన వ్యక్తపరిచారు. గ్రామాల్లో కుప్పలు కుప్పలుగా నిలువ చేసి ఉన్నారని కనీసం మద్దతు ధర కేజీ ?100 కొనుగోలు చేసి గిరిజనులు ఆదుకోవాలని వారు కోరారు. కొండ చీపురు పంట పండించే గిరిజనులు నిరంతరం ఐటీడీఏ సీతంపేట చుట్టూ కాళ్లు అరిగేటట్లు తిరుగుతున్న గిట్టుబాటు ధర లభించడం లేదని వీరు ఆందోళన వ్యక్తపరిచారు. పలు ప్రాంతాల నుండి దళారులు గిరిజన గ్రామాలకు వచ్చి కిలో చీపురు 3 0,40 రూపాయలకు కొనుగోలు చేసి మోసం చేస్తున్నారని దీనిని పరిశీలించవలసిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. జిసిసి ద్వారా కొనుగోలు చేసి న్యాయం చేయాలని కోరుతున్నారు. ఆయనతో పాటు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

వృత్తి విద్యాతోనే నైపుణ్యబివృద్ధికి సోఫానాలు
ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రభాకర్

విశాలాంధ్ర - పొందూరు : విద్యార్థులు విద్యతో పాటు వృత్తివిద్యతోనే నైపుణ్యాభివృద్ధికి సోపానాలౌతాయని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హెచ్. ప్రభాకర్ అన్నారు. స్థానిక ఏపీ మోడల్ స్కూల్ లో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ పై విధంగా అన్నారు. పాఠశాలలో చదు వుతున్న 9వ 10వ తరగతి మరియు ఇంటర్ విద్యా ర్థులు కు వృత్తి విద్యా కోర్సుల్లో బాగంగా అప్పరల్ మేడ్ అప్స్ టైలిరింగ్ కోర్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు ఇంటర్న్షివ్ కోసం స్థానిక టైలరింగ్ షాపు బోటిక్ యు మరియు మగ్గం వర్క్స్ వంటి వాటి యందు ఆసక్తి కలిగిన విద్యార్థులు ఇంటర్నె షిప్ నేర్చుకుంటున్నారు ఈ కార్యక్రమంలో ఒకేషనల్ విద్య కన్సల్టెంట్ బి రాజశేఖర్, జిల్లా జిసిడివో నీరజాక్షి, జిల్లా ఒకేషనల్ కోఆర్డినేటర్స్ బి తిరుపతి రావు, శంకర్ రావులు పర్యవేక్షించారు. స్కూలు ఒకేషనల్ ట్రైనర్ సీపాన మాలతి తదితరులు పాల్గొన్నారు.

చెత్తతో సంపద సృష్టించాలి
డిఎల్‌పిఓ గోపిబాల

విశాలాంధ్ర - టెక్కలి : గ్రామాలలో చెత్త సేకరణ ద్వారా తడి చెత్తను, పొడి చెత్తను వేరు చేసి ఆ వ్యర్థాల నుంచి ఎరువులను తయారు చేసే సంపద సృష్టించుకోవాలని డిఎల్పిఓ గోపిబాల అన్నారు. మండల పరిధిలోని ముఖలింగాపురం గ్రామంలో ఉన్న చెత్త నుండి సంపద తయారి కేంద్రాన్ని ఆయన శనివారం సంద ర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్త సంపద కేంద్రాల నుంచి పంచాయతీకి ఆదాయం పెంచు కోవాలని, వెర్మి కంపోస్ట్ ద్వారా పంచాయతీకి ఆదాయం సమకూర్తుందని అన్నారు. షెడ్ను పూర్తి వినియోగంలోకి తీసుకురావాలని సిబ్బందికి తెలిపారు. ప్రతి ఇంటి నుండి సేకరించేటప్పుడే తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయాలని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఈఓపిఆర్డి, పంచాయతీ కార్యదర్శి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పూడి సత్యంకు ఉగాది పురస్కారం

విశాలాంధ్ర - కవిటి : సామాజిక కోణంలో అనేక కథనాలు రాస్తూ, తన వార్తలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రజాశక్తి విలేకరి పూడి సత్యనారాయణకు ఉగాది పురస్కారం వరించింది. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం జరిగిన వేడుకలో సుప్రీం కోర్టు 48వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ చేతులు మీదుగా సత్యనారాయణకు ఉగాది పురస్కారం అందించారు. ఈ సందర్భంగా రూ.5వేలు రివార్డుతో పాటు రూ.20 లక్షల బీమా సదుపాయం - ప్రశంసా పత్రం అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం డాక్టర్ జస్టిస్ ఎన్వీ రమణ మాట్లాడుతూ అప్పట్లో తాను పాత్రికేయ రంగం పనిచేసిన అనుభవాలు, జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. అంతేకాకుండా విలువలతో కూడిన పాత్రికేయులకు సమాజంలో ఎప్పుడూ గౌరవం ఉంటుందని అన్నారు. అంతేకాకుండా పాత్రికేయ రంగంపై ఉన్న అపోహలు తొలగించాల్సిన బాధ్యత కూడా వారిపైనే ఉందని అన్నారు. ముఖ్యంగా విలువలతో కూడిన ఇరు రాష్ట్రాల ఉత్తమ పాత్రికేయులకు ఉగాది పురస్కారాలతో సత్కరిస్తున్న తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేడవరపు రంగనాయకులు, ప్రముఖ నిర్మాత కంచర్ల అచ్యుతరావు, యువ నటుడు - హీరో కంచర్ల ఉపేంద్ర బాబు, సమాజ సేవకుడు ఏఏబిఎస్ టిఏ దర్బార్ - జంపని వ్యవస్థాపకుడు అంతా మహమ్మద్ నిజాముద్దీన్ నిజమీ షా తాజ్ ఖాదరి (అతా నిజాం బాబా), ఈదా స్పందన ఇంటర్నేషనల్ ఫౌండేషన్ చైర్మన్ శ్యాముల్ రెడ్డి, అఖండ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు విన్నకోట సురేష్, ఏపీఆర్డి ఆర్గనైజేషన్ స్టేట్ కో ఆర్డినేటర్ కుమారి సగం శిల్పా ప్రియాంక, జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఇరు రాష్ట్రల కార్యవర్గ సభ్యులు, ఇరు రాష్ట్రాల పాత్రికేయులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో మెరిసిన కుసుమాలు

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆముదాలవలస పట్టణంలోని ప్రభుత్వ జూనియ ర్ కళాశాల, తొగరాం ప్రభుత్వ జూనియర్ కళాశా లలు లో విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్ష ఫలి తాలలో అధిక మార్కులు సాధించారు. ఒకేషనల్ కోర్సులు చదివే విద్యార్థులు కూడా వెయ్యికి 989 మార్కులు డి స్వప్న సాధించారు. అలాగే ఎంపీసీ బైపీసీలతో దీటుగా ఒకేషనల్ విద్యార్థులు కూడా 50% విజయం సాధించారు. ఎంపీసీలో డి బాలా జీ 966, బైపీసీలో తాన్ని పూర్ణిమ 976 మార్కులు సాధించి ఆముదాలవలసలో మొదటి స్థానంలో నిలిచారు. ఇంటర్మీడియట్ బైపిసి ఎంపీసీ హెచ్ ఈసి సీఈసీ లతో పాటు ఒకేషనల్ లోని వివిధ కోర్సుల్లో విద్యార్థులు రాణించారు. ఒకేషనల్ ఏ ఎస్టీలో మీనాక్షి 943, ఎం ఎల్ టి లో పీ భార్గవి 950 మార్కులు, ఫిషరీష్ లో కే సాయి 953, ఎం ఏ టి లో సింధు భార్గవి 951 మార్కు సాధించారు. అలాగే హెచ్ఈసిలో పి వనజ 853, సీఈసీ లో జి భవాని 725 మార్కులు సాధించారు. తొగరాం, ఆముదాలవలస ప్రభుత్వ కాలేజీ లతోపాటు ప్రైవేట్ కాలేజీలు కూడా మెరుగైన ఫలితాలు సాధించినట్లు ఆయా కళాశాల ప్రిన్సిపల్స్ తెలి పారు. బస్వా శ్రీనిధి 966, బస్వా శ్రీ 982, మా ర్కులు సాధించినందుకు మాజీ ఎమ్మెల్యే, సీని యర్ కాంగ్రెస్ నాయకురాలు బొడ్డేపల్లి సత్యవతి విద్యార్థులకు స్వీట్లు తినిపించి అందించారు. విజయం సాధించిన విద్యార్థులకు పలువురు అభినందనలు తెలిపారు.

ఇంటర్ పరీక్ష ఫలితాలలో మెరిసిన విద్యార్థులు

విశాలాంధ్ర - మెలియాపుట్టి : ప్రభుత్వం శనివారం నాడు విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలకు చెందిన విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ఉత్తీర్ణులయ్యారు. దీనికి సంబంధించి చాపర ఎస్ కె కె జూనియర్ కళాశాల చెందిన ద్వితీయ సంవత్సరం బైపిసి గ్రూప్ నుండి టీ. మనీషా 971 మార్కులు, ఎంపీసీ గ్రూప్ నుండి పేకల శరత్ వంశీ 969, చదువుల జ్ఞానేశ్వర్ రావు 963, టీ. యశ్వంత్ 957, శ్రీధరని 950, ఫస్ట్ ఇయర్ నుండి టీ. పంకజశ్రీ 463, బి. సంజయ్ 460 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. దయానంద్ తెలిపారు. అలాగే స్థానిక ఎస్డిఆర్ఆర్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపు నుండి బోను తరుణ్ 918 మార్కులతో ప్రథమ స్థానంలో ఉండగా ద్వితీయ స్థానంలో జస్మిత సబర 911, బైపీసీ లో 905 మార్కులతో కిరోమని మజ్జిలు మార్కులు సాధించారని, ఈ ఏడాది కళాశాల నుండి సెకండ్ ఇయర్ కి సంబంధించి 93 మంది హాజరు కాగా 59 మంది ఉత్తీర్ణత సాధించారని, అలాగే మొదటి సంవత్సరం 123 మంది హాజరు కాగా 62 మంది ఉత్తీర్ణత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ ఫైడి పద్మావతి తెలియజేశారు.

గ్రామ సమస్యలపై బీజేపీ నాయకులు 'పల్లెకు పోదాం చలో చలో'

విశాలాంధ్ర - పోలాకి : గ్రామ సమస్యలపై పల్లెకు పోదాం గావ్ చలో అబియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం పోలాకి మండలంలో బిజెపి మండల అధ్యక్షురాలు చింతాడ భారతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు జిల్లా సీనియర్ నాయకులు సువాన ఉమామహేశ్వరి గౌరవ సువాన వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయంలో సెక్రెటరీ తో ఇన్సూరెన్స్ తదితర విషయంపై బిజెపి నాయకులు చర్చించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ తీర ప్రాంత మత్స్యకారులకు సెంట్రల్ గవర్నమెంట్ ఆదేశాల మేరకు ఏప్రిల్ 14 నుండి జూన్ 14వ తేదీ వరకు మత్స్యకారులు సముద్రంలో వేట నిషేధించడంతో బెనిఫిషర్ కుటుంబాలకు నెలకు జీవనోపాధి కొరకు 20,000 రూపాయలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పోలాకి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ రవి కుమార్ తో ఆయన ప్రస్తావించగా చల్లాయివలస డోల గ్రామాల్లో ఎఎన్ఎంలు పూర్తిగా లేరని పేషెంట్లకు ఆరు బెడ్లు మాత్రమే సరిపోవని పదికి పెరగాలని పార్టీ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఆసుపత్రిలో ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని ఆర్ఓ ప్లాంట్ పెట్టా లని తెలిపారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సంపతరావు తేజేశ్వరరావు, కరుకోల రామారావు, యండ శ్రీనివాసరావు, సీపాన కృష్ణమూర్తి, కూర్మానజగన్మోహన్, పి.సుజాత, ఎస్.వాసు పాల్గొన్నారు.

జయంతోత్సవాలను ఘనంగా జరుపుకోవాలి

విశాలాంధ్ర - మెలియాపుట్టి : ఏప్రిల్ 11వ తేదీ నుండి 14వ తేదీ వరకు జరిగే పూలే, అంబేద్కర్ తదితర వారి జయంతోత్సవాలను ఘనంగా జరుపు కోవాలని కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మిస్కా కృష్ణయ్య అన్నారు. కుల నిర్మూలన పోరాట సమితి వారి ఆధ్వర్యంలో శనివారం నాడు మెలియాపుట్టి మండలంలో గల సుర్జిని గ్రామంలో కుల నిర్మూలనా పోరాట సమితి వారి ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ తదితర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత, పీడిత కులాల ఆత్మగౌరవ పోరాట దినాలుగా పాటిద్దామని వాడవాడలా పూలే, అంబేద్కర్ జయంతోత్సవలను ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటుగా కే ఎన్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు బెలమర ప్రభాకర్, జిల్లా సహాయ కార్యదర్శి రాకోటి రాంబాబు, జిల్లా కార్యవర్గ సభ్యుడు రామారావులు అనేక విషయాలు పై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మిస్క క్రిష్ణయ్యతో పాటు జిల్లా అధ్యక్షులు బి. ప్రభాకర్, కార్యదర్శి రాంబాబు, భీమో నాయకో, అప్పారావు, సింహాద్రి, నారాయణ, తులసమ్మ, సీతమ్మ రామలక్ష్మి, వరలక్ష్మి, అప్పలమ్మ, శ్రీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించండి : డా.ఎం.కె.మిశ్రో

విశాలాంధ్ర - ఎల్ఎన్‌పేట : లక్ష్మీ నర్సు పేట గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల నందు వచ్చే విద్యా సంవత్సరం 2025-2026 అడ్మిషన్లు చేర్పుంచుటకు గాను గ్రామంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయుడు లయన్.డా.ఎం.కె.మిశ్రో మాట్లా డుతూ తమ పాఠశాల ప్రభుత్వ నిబంధనల ప్రకారం మోడల్ ప్రాథమిక పాఠశాలగా రూపొందించ బడుతుందని నాణ్యమైన విద్యబీ మధ్యాహ్నం భోజనంబీ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థులు కిట్లుబీ తల్లి కి వందనం మొదలగు ప్రభుత్వ పథకాలు కూడా అందించడం జరుగుతుంది అని తెలిపారు. కావున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలపర్చుటకు తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.ఉపేందబీ అంగన్వాడీ టీచర్లు ఎం.వి.ఎస్.బి.లక్ష్మీ .అరుద్రబీ విజయలక్ష్మిబీసంగీత పాల్గొన్నారు.

కెరీర్ అన్వేషణకు అవకాశం కల్పించేందుకే ఇంటర్న్‌షిప్

విశాలాంధ్ర - కవిటి : కెరీర్ అన్వేషణకు అవకాశం కల్పించేందుకే ఇంటర్న్‌షిప్ కార్యక్రమం ఏర్పాటు చేశామని ప్రధానోపాధ్యాయుడు శివరాం పాడి అన్నారు. శనివారం రాజపురం సబ్ స్టేషన్ లో ఇంటర్న్‌షిప్ కార్యక్రమంలో భాగంగా విద్యుత్ పై వృత్తిపరమైన శిక్షణ కార్యక్రమం చేప ట్టారు. ఈ సందర్భంగా ఒకేషనల్ ట్రైనర్ వల్లభ నవ్య మాట్లాడుతూ ఇంటర్న్‌షిప్ అనేది విద్యా ర్థులు మరియు ఇటీవల గ్రాడ్యుయేట్లు వారి అధ్యయన రంగం లేదా కెరీర్ ఆసక్తికి సంబం ధించిన సంస్థలో పని అనుభవం పొందడానికి అందించే ఒక వృత్తిపరమైన శిక్షణ కార్యక్రమం అని తెలిపారు.

రగ్బీ రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టు ప్రయాణం

విశాలాంధ్ర - టెక్కలి : ఈనెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు అనంతపురంలో జరుగునున్న రగ్బీ రాష్ట్రస్థాయి పోటీలకు శ్రీకాకుళం జిల్లా బాలురు, బాలికల జట్లు శనివారం బయలుదేరుతున్నట్లు రగ్బీ జిల్లా అధ్యక్షులు డొంకన రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా జట్లకు క్రీడ దుస్తులు బహుకరించి, విజయం సాధించి తిరిగి రావాలని కోరారు.రగ్బీ లో జిల్లాకు మంచి పేరును తీసుకురావాలని క్రీడాకారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ పొన్నాడ పారతీశం, వ్యాయామ ఉపాధ్యాయులు బాడాన నారాయణ రావు, ఎన్ జనార్ధన రావు, కేకే రామిరెడ్డి, ఎస్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య, అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండల కేంద్రంలో గల శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణంలో ముందస్తు అంబేద్కర్ జయంతిని, ఇంజనీర్స్ డే సందర్భంగా మోక్ష గుండం విశ్వేశ్వరయ్య జన్మదిన వేడుకలను ఉపాధ్యా యులు, విద్యార్థులు ఘనంగా నిర్వ హిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య, అంబేద్కర్ ఇరువురి చిత్ర పటాల వద్ద ప్రిన్సిపల్ పండి బిందు మాధవి ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వీరి ఇరు వురిని ఉద్దేశించి ఉపాధ్యాయులు సంతోష్ విద్యా ర్థులకు మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజనీర్ గా చేసిన సేవలు అతను యొక్క ఆలోచనలు విద్యా ర్థులకు తెలియజేశారు. అలాగే ఏవో రాణి అంబే ద్కర్ యొక్క ఆశయాలు భారతజాతికి రాజ్యా ంగం రూపంలో అతను చేసిన సేవలు ప్రస్తు తం భారతదేశంలో ఉన్న రాజ్యాంగ పీఠిక గూర్చి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐతమ్‌లో ఉచిత మెగా దంత వైద్య శిబిరం

విశాలాంధ్ర - టెక్కలి : ఆదిత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం ఉచిత దంత వైద్య శిబిరం జరిగిందని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం శ్రీ సాయి డెంటల్ కళాశాల మరియు రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వైద్యులు డాక్టర్ ప్రత్యూష, క్యాంప్ ఇన్చార్జ్ జయంతి లు పాల్గొని 900 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐతమ్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ బివి రమణ, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి ఎస్ వి మారుతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డాగ్ స్క్వాడ్ సహాయంతో తనిఖీలు : ఎస్ఐ రఘునాధరావు

విశాలాంధ్ర - టెక్కలి : గంజాయి, మత్తు పదా ర్థాలు నియంత్రణలో భాగంగా జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలో స్థానిక చాకిపల్లి కొత్తూరు, ఆర్టీసీ కాంప్లెక్స్, గోపినాధపురం సమీపంలో ఉన్న దుకాణాలు పరిసరాలు నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సహాయంతో ఎస్ఐ రఘునాధ రావు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఆ పరిధిలోని అనుమానిత గంజాయి, గుట్కా దాచిపెట్టేందుకు అవకాశం ఉన్న బ్యాగులలో, సంచిలలో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్లతో విస్తీరంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని వారికి ఎప్పటికప్పుడు పలు అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజల ప్రాణాలకు హాని చేసే గంజాయి, మత్తు పదార్థాలను నిర్మించడంలో ప్రజలు, యువత కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. మండలాలలో గంజాయి మూలాలను తొలగించడం కోసం స్థానిక పోలీసులు పటిష్టంగా చర్యల తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలలో స్థానిక పోలీసులు తదితరులు ఉన్నారు.

వార్డుల్లో పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీతా సాగర్ అన్నారు. ము న్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు పూజారిపేటలో రూ. 22.50 లక్షల నిధులతో నిర్మించనున్న కాలు వల నిర్మాణాల పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆధ్వర్యంలో, కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వార్డులకు మె రుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. సిసి రోడ్లు, మురుగు కాలువలు లేని ప్రాంతాలను గుర్తించి సత్వరమే నిర్మాణాలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని విమ ర్శించారు. వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పించక పోవడంతో నానా ఇబ్బందులు పడ్డారని తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం, అభివృద్ధి అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసాగర్, సంపత్ రావు ముర ళీధర్ రావు, తిరుపతిరావు, కూన రాము, కూన ఆంజనేయులు, చిగులపల్లి చిన్ని, ఎన్ని శ్రీదేవి, బగాది భాస్కర్ రావు, కొండబాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ ఫలితాలలో ఎస్వీజే విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర - కవిటి : 2025 విద్యా సంవత్సరం మార్చిలో జరిగిన ఇంటర్ పబ్లిక్ పరీక్షలలో ఎస్విజె విద్యార్థులు మంచి ప్రతిభ కనపరిచారు. శనివారం వెలువడిన ఫలితాలలో ఇంటర్మీ డియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో పి.గాయత్రి (బైపీసీ)(941/1000), పి.పల్లవి (బైపీసీ) (849/1000) ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో పి నవ్య (ఎంపీసీ) (310/470) సాధించారు. ఈ విద్యార్థులకు ఎస్ బి జె మానేజ్మెంట్ బి. వి. వి. ప్రసాద్ రావు, బి. ఝాన్సీ, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ అధ్యాపక సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

మెరిసిన బ్రాహ్మణతర్లా హైస్కూల్ ప్లస్ విద్యార్థిని
సత్తా చాటిన పలాస, గోవిందపురం కళాశాలల విద్యార్థులు

విశాలాంధ్ర - పలాస/వజ్రపుకొత్తూరు : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రథమ మరియు ద్వితీయ ఇంటర్ ఫలితాలలో నియోజకవర్గంలోని ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ప్రవేట్ కళాశాలల విద్యార్థులకు దీటుగా మార్కులు సాధించి తమ సత్తా చాటారు. పలాస మండలం లోని బ్రాహ్మణతర్ల హైస్కూల్ ప్లస్ (బాలికల జూనియర్ కళాశాల) విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారు. జూనియర్ ఇంటర్ లో 80శాతం ఉత్తీర్ణతతో పాటు బి. పల్లవి 445/470 ఎన్. మౌనిక 431/440 పి. ప్రశాంతి 429/470 పి. రమ్య 412/440 మార్కులు సాధించగా, సీనియర్ ఇంటర్లో 89 శాతం ఉత్తీర్ణతతో పాటు ఎన్. మనీష కు 952/1000 మార్కులు వచ్చాయి. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులకు ప్రధానోపాధ్యాయులు ఎన్వీ. రమణా రావు, కళాశాల సిబ్బంది ఈశ్వరరావు, మధుబాబు, రమేష్, సుధాకుమారి, చంద్రశేఖర్, మెహర్ సుధ అభినందించారు.

గోవిందపురం విద్యార్థులు ప్రభంజనం

వజ్రపు కొత్తూరు మండలం పూండి గోవిందపురం ప్రభుత్వం జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యదిక మార్కులు సాదించి ప్రభంజనం సృష్టించారని కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ రమేష్ పట్నాయక్ అన్నారు.శనివారం విడుదలైన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో మార్క లు సాదించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరం బైపిసిలో కోనారి అంజు 950/1000, టెంక సంధ్య 909/1000, ఎంపీసిలో కుసుమ 819/1000 సీఈసీలో ఎస్ హరిక 909/1000 మార్కులు సాదించారని అన్నారు.ప్రథమ సంవత్సర ఎంపీసిలో గుంటు జాస్మిన్ 443/470,చాందిని 404/470, బైపీసిలో వంక తులసి 424/440,కిక్కిర కీర్తన 411/440, బార్గవి 404/440 మార్కులు సాదించారని అన్నారు. అదేవిదంగా ప్రథమ సంవత్సరం సిఈసిలో వి అర్చణ 430/500, హెచ్సీలో కె పూజ 413/500, ద్వితీయ సంవత్సరం హెచ్ఎసీలో టి లిఖిత 735/1000 మార్కులు సాదించుకున్నారని అన్నారు. విద్యార్థులు 60 శాతం వృత్తిరిత సాదించారని అన్నారు. ప్రదమ, ద్వితీయ సంవత్సర అన్ని గ్రూపుల విద్యార లు 400కు పైగా మార్కులు సాదించిన వారు 12 మంది, మరియు 900కు పైగా సాదించిన వారు 8 మంది ఉన్నారని అన్నారు. అత్యదిక మార్కులు సాదించిన విద్యార్థులకు అధ్యాపకులు మరియు తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

ప్రతిభ చాటిన పలాస విద్యార్థులు

పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ, ద్వితీయ ఏడాది విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. ద్వితీయ ఏడాదిలో బైపీసీ విద్యార్థిని నెయ్యల మౌనిక 966, హెచ్ఈసీ విద్యార్థినిలు రేణుకా సబర్ 924, చెలియా హేమావతి 910, ఎంపీసీ విద్యార్థిని ఆర్. గౌరి 893, సీఎస్ఈ విద్యార్థిని జి.సౌజన్య 899, ఏ అండ్ టీ లో బి.అఖిల 910, సీఈసీ లో సవర నిఖిల 887, ప్రథమ ఏడాదిలో ఎంపీసీ విద్యార్థి గౌతమ్ బెహరా 450/470, సీఎస్ఈ విద్యార్థిని ఎమ్.తపస్వి 473, హెచ్ ఈసీ విద్యార్థిని ఎస్. డేనియా ప్రీతి 462, సీఈసీకి చెందిన సవర మీనాక్షి 449, ఏఅండ్ టీ లో ఎస్. కార్తీక్ 454 మార్కులను సొంతం చేసుకున్నారని ప్రిన్సిపల్ కుప్పిలి నరసింహమూర్తి చెప్పారు. ఈ సందర్భంగా ప్రతిభావనులను ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు.